క్లుప్తంగా

నారాయణుడి కల్యాణం



ఉత్సవమూర్తులను పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

పెద్దపప్పూరు: ధనుర్మాసం పౌర్ణమి సందర్భంగా అశ్వర్థనారాయణ స్వామి క్షేత్రంలో మంగళవారం స్వామి కల్యాణోత్సవాన్ని నేత్రపర్వంగా సాగింది. నారాయణ స్వామి, శ్రీదేవి,భూదేవి ఉత్సవ మూర్తులను వధూవరులుగా పట్టువస్త్రాలతో అలకంరించి కల్యాణ తంతు జరిపించారు. అనంతరం స్వాముల ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగించారు. యాడికి మండలం వెంగన్నపల్లికి చెందిన మహిళా భజన బృందం భక్తికీతాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్యం అన్నదానం ఏర్పాటుచేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సుధీర్ కుమార్ శర్మ, బాలసుబ్రమణ్యాశర్మ, సునీల్ కుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శింగనమల అభివృద్ధికి కృషి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: శింగనమల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. స్థానిక రంగరాయుల చెరువు పాతమరువ నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు రూ.కోటి నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోకి వచ్చేందుకు అనువుగా డబుల్‌లైన్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం వైకేపీ కార్యాలయం వద్ద నిర్మించిన వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచ్ నాగమునెమ్మ, వైస్ ఎంపీపీలు నరసింహులు, విజయ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్‌పర్సన్ మూడ్ గీత, డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్వీ నారాయణ, యూత్ మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, ఎల్.రాజు, నాగవర్ధన్‌రెడ్డి, అబ్దుల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్యాలు అవసరం




శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

బుక్కరాయసముద్రం: ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్యాలు ఎంతో అవసరమని ఏపీఎస్ఎస్‌డీసీ ట్రైనర్ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. మంగళవారం రోటరీపురంలో ఉన్న ఎస్‌ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం వారు ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా బీటెక్ సెకండియర్ విద్యార్థులకు గేమ్ డిజైన్ యూజింగ్ బిల్డ్ బాక్స్‌పై స్కిల్ ఒరియెంటెడ్ కోర్సు-1పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ చదువుతలో పాటు టెక్నాలజీపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు. బిల్డ్ బాక్స్ అంటే సాంకేతిక నైపుణ్యంతో సంబంధం లేకుండా ఎవరైనా అద్భుతమైన గేమ్‌లను సృష్టించడానికి ఉపయోగించే సాఫ్ట్‌వేర్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి, వీర ప్రకాష్, షాజాహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

పామిడి: స్థానిక షాదీఖానాలో మంగళవారం పామిడి లయన్స్‌క్లబ్, బెంగళూరు ప్రముఖ శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు నందిని 220 మందికి కంటి పరీక్షలు చేసి 77 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. పామిడి లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి నల్లపాటి తిరుపతి నాయుడు, అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు పీసీ జయరాంరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రోషన్‌జమీర్, శివప్రసాద్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సమ్మెకు వలంటీర్లు దూరం



సమ్మెకు వెళ్లలేదని తెలియజేస్తున్న వలంటీర్లు

నార్పల: తాము సమ్మెలోకి వెళ్లలేదని గ్రామ వలంటీర్లు తెలియజేశారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకరులతోమాట్లాడారు. తాము సమ్మె చేయడం లేదని, ఆడుదాం .. ఆంధ్రా, కొత్త ఆరోగ్యశ్రీకార్డుల పంపిణీలో పాల్గొన్నామని తెలిపారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు కల్పించలేదన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



గార్లదిన్నె మండలం ఇల్లూరులో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

● ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: గ్రామీణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికే జగనన్న ఆడుదాం ఆంధ్రా పోటీలకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలోని పాలకులు కేవలం ఓట్ల కోసం ఖర్చు పెట్టారని, కాని జగనన్న భవిష్యత్ తరాల కోసం ఖర్చు పెడుతున్నారన్నారు. రాష్ట్రం బాగుండాలంటే నేటి బాలల చేతిలో ఉందని భావించి, విద్య, క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొని నియోజకవర్గంకు మంచి పేరు తీసుకరావాలన్నారు. అనంతరం వాలీబాల్ , కబడ్డీ, ఖోఖో పోటీలను ప్రారంభించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీపీ యోగేశ్వరి, వైస్ ఎంపీపీలు నరసింహులు, విజయ, ఎంపీటీసీ ఉమా, సర్పంచ్ నాగమునెమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంఈఓ నరసింహరాజు, పీడీలు నందకుమార్ , పీఈటీ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకం

జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు కార్తీక్, గోవర్ధన్‌రెడ్డి జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించడంతో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వారనికి సన్మానించి రూ.5 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకం అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు.

యల్లనూరు: మండలవ్యాప్తంగా మంగళవారం ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభమయ్యాయి. స్పెషలాఫీసర్ ఫిరోజ్ ఖాన్, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ గంగాదేవి, ఎండీఓ వీరరాజు పోటీలను ప్రారంభించారు. మండల కేంద్రంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ తిమోతి, సర్పంచులు నాగకుమారి, ఓబుళమ్మ, సాయి, ఎంఈఓలు చంద్ర శేఖర్, పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్పల: మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ నాగేశ్వరరావు, మన్నీల, సుప్రియ, తహశీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ దివాకర్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందించారు.

బుక్కరాయసముద్రం: స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను జెడ్పీటీసీ భాస్కర్ ప్రారంభించారు. మండల స్పెషలాపీసర్ శ్రీదేవి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ తేజోత్స్న, సర్పంచ్ పార్వతి, మండల కన్వీనర్ అంకే నరేష్, ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి, మండల విద్యా అధికారి-2 లింగా నాయక్, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, హెచ్‌ఎం వసుందర ఉన్నారు.

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభమయ్యాయి. గార్లదిన్నె, కనంపల్లిలో ఎంపీపీ వెంకటనారాయణ, గార్లదిన్నె సర్పంచు సుబ్బమ్మ, కనంపల్లి సర్పంచు సంజమ్మ, మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి పోటీలు ప్రారంభించారు. క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేశారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ విజయ భాస్కర్, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

శింగనమల(పుట్లూరు): ఆడుదాం ఆంధ్రా పోటీల్లో రాణించాలని శింగనమల మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూమిరెడ్డి సునీత క్రీడాకారులకు సూచించారు. మంగళవారం పుట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పోటీలను ప్రారంభించారు. సర్పంచ్ ఓబిలేసు, తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంఈఓ శ్రీదేవి, ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



యాడికిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న అధికారులు, నాయకులు



పెద్దపప్పూరులో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

క్రీడా స్ఫూర్తి చాటండి

● ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు: క్రీడా స్ఫూర్తి చాటాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మంగళవారం రైల్వే క్రీడామైదనంలో ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, ఆర్‌డీఓ వాకా శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ మల్లికార్జున, తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే వైవీఆర్ జాతీయ, ఆడుదాం ఆంధ్రా జెండాలను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల నుంచి గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు మంచి చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మంచి క్రీడాకారులుగా ఎదగడం ద్వారా ఉద్యోగ అవకాశాలు వచ్చే ఆస్కారం ఉందన్నారు.

క్రీడాకారులకు సత్కారం..

రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన శ్వేత(షటిల్), తన్మయి (బాక్సింగ్) క్రీడాకారులను ఎమ్మెల్యే వైవీఆర్ ఘనంగా సత్కారించారు. అనంతరం ఎమ్మెల్యే ఆడుదాం ఆంధ్రా ప్రతిజ్ఞను క్రీడాకారులతో చేయించారు. ఎమ్మెల్యే క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఎమ్మెల్యే బ్యాటింగ్ చేయగా ఆర్‌డీఓ, మున్సిపల్ కమిషనర్ బౌలింగ్ చేశారు. ఎంపీపీ బి.మాధవి, పట్టణ అధ్యక్షుడు బి.సుంకప్ప, మాజీ మున్సిపల్ చైర్మెన్ రామాంజినేయులు, గుత్తి మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్‌యాదవ్, కౌన్సిలర్లు కేవీ నాగరత్న, నీలావతి, దర్గా చెన్నమ్మ, వై.సుధాకర్, రవీంద్ర, నగేష్, చాంద్‌బాషా, వార్డు ఇంచార్జులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను గుర్తించేందుకే ఆడుదాం ఆంధ్రా

గుంతకల్లు: పట్టణ, గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో నిలబెట్టడానికే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి విలేకరులతో మాట్లాడారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగాల్లో నియోజవర్గ వ్యాప్తంగా దాదాపు 21వేలకు మందికి పైగా క్రీడాకారులు పేర్లు నమోదు చేయించుకున్నట్లు తెలిపారు. దాదపు 47 రోజులు పాటు జరిగే ఆడుదాం ఆంధ్రా పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎన్.రామలింగప్ప, జింకల రామాంజినేయులు, పట్టణాధ్యక్షుడు బి.సుంకప్ప, కౌన్సిలర్లు లింగన్న, సుమో బాషా, జేసీబీ చాంద్‌బాషా, కోఆప్షన్ సభ్యుడు రాజశేఖర్, వార్డు ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మండలంలోని ఊబిచెర్ల గ్రామంలో ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి మంగళవారం వాలీబాల్ పోటీతో క్రీడలను ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో మట్టిలో మాణిక్యాలను గుర్తించేందు కోసమే సీఎం జగన్ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. పోటీలో పాల్గొన్న వారు మంచి ప్రతిభ కనబరచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఎంపీపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, వన్నేదొడ్డి సర్పంచ్ బేడల లక్ష్మిదేవి, పీఆర్ ఏఈ మల్లేష్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ రామరంగారెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.

యాడికి: స్థానిక ఉన్నత పాఠశాల, నిట్టూరు ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ లోని క్రీడా మైదానాల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను మండల ప్రత్యేక అధికారి రాజన్న దొర, ఎంపీడీఓ లక్ష్మినారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ప్రారంభించారు. యాడికి మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, ఉప సర్పంచు కాసా చంద్ర మోహన్, ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, ఆయా పాఠశాలల పీఈటీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని ఎంఎస్ ఫుట్ బాల్ క్రీడామైదానంలో మంగళవారం ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, కమిషనర్ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శ్రీనివాసరెడ్డి, సీఐ వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పీరా, సచివాలయ కన్వీనర్ రంగస్వామి, జిల్లా కార్యదర్శులు గురు ప్రసాద్‌యాదవ్, రాజ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, ఫరూక్, వరదరాజులు, నజీర్, పీఈటీలు పుష్పరాజ్, వెంకట రమణ పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: నెలగొండలో ఎంపీపీ బీవీ మాధవి ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు పోటీలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఎంపీడీఓ వెంకటరమణప్ప, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పామిడితో పాటు ఎద్దులపల్లి, పాళ్యం గ్రామాల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభమయ్యాయి. పామిడిలో ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, ఎద్దులపల్లి మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు, పాళ్యంలో సర్పంచ్ రామాంజనేయులు పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జగనన్న ఆడుదాం-ఆంధ్రా పోటీలు ఏర్పాటు చేశారన్నారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్ రెడ్డి, సింగిల్‌విండో మాజీ ప్రెసిడెంట్ చుక్కలూరు రామకృష్ణారెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, వైస్ కన్వీనర్ శివారెడ్డి, పట్టణ బీసీ సెల్ కన్వీనర్ చీమల నగేష్, జీ వీరా, బోయ రమణ పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడాదాం ఆంధ్రా పోటీలు ప్రారంభమయ్యారు. మండల ప్రత్యేకాధికారి వెంకటరమణనాయక్ , తహసీల్దార్ నాగభూషణ ,ఎంపీడీఓ కుళ్ళాయిస్వామి, ఎంఈఓ రాముడు , వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, బీసీ విభాగం నేత వెంకటస్వామిగౌడ్, ఎంపీపీ శ్రీదేవి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: అర్బన్ పరిధిలోని మూడు క్రీడా ప్రాంగణాల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు మున్సిపల్ కమిషనర్ జి.రవి, ఎంఈఓ నాగరాజు మంగళవారం ప్రారంభించారు. ముందుగా కమిషనర్ జి.రవి క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారికి క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. గాంధీనగర్, బంకమడి, చేనేత కాలనీ సచివాలయ పరిధిలోని క్రీడాకారులకు పోటీలను నిర్వహించారు.

పెద్దపప్పూరు: మండలకేంద్రంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపీపీ వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసి సభ్యురాలు రమాదేవి, స్పెషలాఫీసర్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీఓ రామక్రిష్ణ, తహసీల్దార్ లక్ష్మణాయక్, పీడీలు పాల్గొన్నారు.



పామిడిలో పోటీలను ప్రారంభిస్తున్న ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత



గుత్తిలో క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడుతున్న చైర్ పర్సన్ వన్నూర్ బీ



యల్లనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



నార్పలలో క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందిస్తున్న దృశ్యం

క్రీడలతో మానసికోల్లాసం

● ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దపోలమడ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో, క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమి విజయానికి మెట్టు లాంటిదన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోటీలను ఏర్పాటు చేశారన్నారు. క్రీడాకారులు పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, ఆర్‌డీఓ గ్రంధి వెంకటేష్ , మున్సిపల్ కమిషనర్ రవి, తహసీల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీఓ రంగారావు, ఎంఈఓ నాగరాజు, డీఎస్పీ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా మరోసారి ఎగరేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: నియోజకవర్గ ప్రజలకు జేసీ సోదరులనే రాక్షసుల నుంచి శాశ్వత విముక్తి కలగాలంటే మరోసారి తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పెద్దపోలమడ సమీపంలోని ఆయన తోటలో తాడిపత్రి మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు రానున్నాయని, గ్రామాల్లో అందరినీ కలుపుకొని పోవాలన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఓ రాక్షసుడని, తాను అధికారంలో ఉన్నప్పుడు తన సోదరుడు జేసీ దివాకర్‌రెడ్డినే ఇంట్లోకి రానివ్వలేదన్నారు. అలాంటి మనస్తత్వమున్న వ్యక్తికి అధికారం కల్పిస్తే తాడిపత్రి ప్రజలను వైఎస్సార్‌సీపీ నాయకులను ఏవిధంగా ఇబ్బంది పెడతాడో ఆలోచించుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సమస్యలు గుర్తించి పరిష్కరిస్తామన్నారు. నాయకులు కాకర్ల రంగనాథ్, రామేశ్వర రెడ్డి, రామశేఖర్, కిశోర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, పెద్దిరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులు, రామ్మోహన్‌రెడ్డి, మునిరెడ్డి, కొండారెడ్డి, శివారెడ్డి, నాగార్జునరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, కాశి, చంద్రశేఖర్‌రెడ్డి, టోపీ బాషా, కళ్యాణి, ప్రదీప్‌రెడ్డి, రవి, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఓబిరెడ్డి, పల్లె నాగేశ్వరెడ్డి, కైపా శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకులు ప్రారంభం

తాడిపత్రి: పట్టణంలోని అంజనేయస్వామి మాన్యం (35వార్డు)లో మంగళవారం వాటర్ ట్యాంకులను ప్రారంభించారు. కాలనీకి చెందిన నాయకుడు మహమ్మద్ షాకీర్ దాదాపు 3 లక్షల సొంత ఖర్చుతో కాలనీలో బోరుబావితోపాటు దాదాపు 7 ట్యాంకులను ఏర్పాటు చేశాడు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మహమ్మద్ షాకీర్‌ను అభినందించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ, వక్ఫ్ బోర్డ్ సెక్రటరీ బాబా, కౌన్సిలర్ రాఘవేంద్ర, పేరం ఆది పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి



చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చిక్కవడయార్(బీకేఎస్)చెరువులో పీఎంఎంఎస్‌వై పథకం కింద 1.47 లక్షల చేపల పిల్లను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేపల పెంపకం లాభదాయకంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత అన్ని చెరువులను నీటితో నింపామన్నారు. జెడ్పీటీసీ భాస్కర్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ తేజోత్స్న, సర్పంచ్ పార్వతి, మండల కన్వీనర్ అంకే నరేష్, ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు నగేష్, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ఎఫ్‌డీఓ పక్కీరప్ప, మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ భాస్కర్, పూల నారాయణస్వామి, కొండన్న, రామాంజనేయులు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వ్యక్తికి తీవ్ర గాయాలు

గుత్తి రూరల్: జక్కలచెరువు గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం ద్విచక్రవాహనం పైనుంచి పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గొందిపల్లి గ్రామానికి చెందిన ఓబుళరెడ్డి అనే వ్యక్తి గుత్తిలో పని నిమిత్తం బైక్‌పై బయలుదేరాడు. జక్కలచెరువు గ్రామ సమీపంలో వేగంగా వెళ్తున్న బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు 108లో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల సమక్షంలో పోస్టుమార్టం

గుంతకల్లు: రైల్వే రిటైర్డు ఉద్యోగి ఆసీఫ్‌ఉల్లా మృతదేహానికి పోలీసులు, కుటుంబ సభ్యుల సమక్షంలో పోస్టుమార్టం చేసినట్లు తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆసీఫ్‌ఉల్లా మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులు ఈనెల 16న కర్ణాటకలోని బీజాపూర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం పాతబస్టాండ్ సమీపంలోని ఖబర్‌స్తాన్‌లో బీజాపూర్ సీఐతోపాటు తహసీల్దార్, టూటౌన్ సీఐ గణేష్ సమక్షంలో వైద్యులు ఆసీఫ్‌ఉల్లా మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేశారు.

శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని వినతి

గుంతకల్లు రూరల్: పట్టణ శివారులోని దోనిముక్కల ఏరియాలో క్రైస్తవ శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టణంలోని క్రైస్తవులు కోరారు. ఈమేరకు మంగళవారం తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

తాడిపత్రిటౌన్: స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మంగళవారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెద్దిరాజు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక జరిగింది. మండలాధ్యక్షుడిగా వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా గంగరాజు, ప్రధాన కార్యదర్శులుగా పుల్లయ్య, నరసింహులు, కార్యదర్శులుగా శరత్, రామాంజని ఎన్నుకున్నారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని గౌతమేశ్వరాలయంలో మంగళవారం దత్తాత్రేయ స్వామి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామికి గణపతి పూజ, అభిషేకాలు, అర్చనలు, కాగడ హారతి, క్షీరాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పల్లకోత్సవాన్ని నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు వినియోగం చేశారు.

తాడిపత్రి: యర్రగుంటపల్లిలోని దత్త ఆశ్రమంలో మంగళవారం దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమీప గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులు నరసింహులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి భజన పోటీలు ఏర్పాటు చేశారు.

పేదలకు చీరల పంపిణీ

పామిడి: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక సీఎస్ఐ చర్చిలో మంగళవారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సీఎస్ఐ చర్చి మాజీ సెక్రటరీ పరదేశి జయరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, పామిడి యంగ్‌మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు పరదేశి ప్రిస్కిల్లా రత్నరాజు ఆధ్వర్యంలో చీరలు అందజేశారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

గుంతకల్లు/తాడిపత్రి టౌన్/ శింగనమల: గుంతకల్లు, తాడిపత్రి, శింగనమలలో మంగళవారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. గుంతకల్లులో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేశారు. గుంతకల్లులో నాయకులు గోవిందు, వీరభద్ర స్వామి, గోపీనాథ్, రాముదాయల్, తాడిపత్రిలో రంగయ్య, నారాయణ రెడ్డి, శింగనమలలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు రామాంజనేయులు పాల్గొన్నారు.

కుష్టు సామాజిక సమస్య

గుత్తి రూరల్: కుష్టును సామాజిక సమస్యగా చూడాలని డీపీఎంఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మాముడూరులో గ్రామస్తులకు కుష్టుపై బేతాపల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం డీపీఎంఓ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ సుధారాణి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉంటేనే కుష్టును రూపుమాపవచ్చన్నారు. బాధితులను ఆదరించాలన్నారు. వైద్య సిబ్బంది లాజరస్, ఆంజనేయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.